REG.No.M.2185 REG.No.N.45

The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper in
H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర భాద్రపద బ॥ ౧౩ శనివారము **20—9—30** { సంచిక ౩౭

ఏజెంట్లు కావలయును

మా పత్రికకు చందాదారులను కూర్చుటకు దిగువ స్థలములలో ఏజెంట్లు కావలయును —

౧. సికింద్రాబాదు, ౨. భువనగిరి, ౩. జనగామ, ౪ వరంగల్లు, ౫ మహిబూబాబాదు ౬ ఖమ్మం, ౭ ఆదిలాబాద, ౮ మహబూబునగరు ౯ నిజామాబాదు, ౧౦ బెజవాడ ౧౧ కరీంనగరము, ౧౨ నాందేడు, ౧౩ గుల్బర్గా, ౧౪ సూర్యాపేట, ౧౫ మిర్యాలగూడెం, ౧౬ దేవరకొండ, ౧౭ ఆసిఫాబాదు

వివరములకై దిగువవారికి వ్రాయుడు


మేనేజరు
గోలకొండ పత్రిక
త్రూపుబజారు హైదరాబాద్ దక్కన్

మహారాజా సర్ కిషన్‌ప్రసాద్ బహాదుర్ ఎమినుస్సల్తనత్



వీరు నిన్న రెడ్డిగ్రంథాలయమును తెరచిరి.

రెడ్డి గ్రంధాలయ భవనము.



గోలకొండపత్రిక అనుబంధము

ప్రమోదూతనామ సంవత్సర భాద్రపద బ॥ ౧౩ శనివారము **20—9—30**

రెడ్డిజనసంఘమునకై విరాళములనొసంగిన దాతలు

1	శ్రీమంతు మహారాజా సీతారాం భూపాలు బహద్దరుగారు	గద్వాల	8700 కల్దారు
2	మ॥రా॥శ్రీ చల్ల వెంకటరామారెడ్డిగారు	కర్నూలు	500 ,,
3	,, సుంకవరము రామకృష్ణారెడ్డిగారు	,,	500 ,,
4	,, బి. రంగారెడ్డి అబ్కారీఅవ్వల్ [illegible] తాలుక్దారుగారి మూలమున సాగరు		160 ,,
5	,, కోడుమూరు పుల్లారెడ్డిగారు	జల్లాపురం	50
6	శ్రీమంతు రాజానాయని వెంకటరంగారావు బహద్దరుగారు	మునుగాల	500
7	మ॥రా॥శ్రీ పింగళి కోదండరామారెడ్డిగారు దేశముఖు	కంరాత్మకూరు	4000
8	,, కీసర చన్నకృష్ణారెడ్డిగారు దే॥	దుప్పెల్లి	250
9	శ్రీ రాణిరంగనాయకమ్మగారు	గోపాలపేట	4000
10	శ్రీమంతు రాజారామేశ్వర్రావు బహరిజలవంతు బహద్దరుగారు	వనపర్తి	25000
11	మ॥రా॥శ్రీ కప్టాన్ నారాయణరెడ్డిగారు	హైదరాబాద	25
12	,, పింగళి వెంకటరామారెడ్డిగారు దేశముఖు	వడ్డెపల్లి	10000
13	శ్రీమంతురాజా పార్థసారధీ అప్పారావు పాల్వంచ సైనె అశ్వారావు బహద్దరుగారు		115-12-0
14	,, రాజారాజేశ్వరరావుబహద్దరుగారు	దోమకొండ	5000
15	,, సురభివెంకటలక్ష్మారావుబహద్దరుగారు	జటప్రోలు	5000
16	మ॥రా॥శ్రీ వామన్‌నాయకుగారు జా॥	గాలిగూడెం	500
17	,, రాజావెంకటభూమారెడ్డిసర్ దే॥	ఆర్మూరు	500
18	,, తడకమళ్ల సీతారామచంద్రరావుగారు మక్తేదారు	చేబ్రోలు	400
19	,, నానకురాంగారు సాహు ఉస్మానగంజు	హై॥	200
20	,, నర్సాగౌడుగారు	నిజామాబాద	500
21	,, కొండా వెంకటరంగారెడ్డిగారు వకీలు	పీల్ఖాన హైదరాబాద	500
22	,, కొత్తా బసిరెడ్డిగారు	పేరూరు	300
23	,, రామారెడ్డిగారు దే॥	తాటికొండ	250
24	,, రాజావేంకట రామారెడ్డి బహద్దరుగారు కొత్వాలు	హైద్రాబాదు	500
25	శ్రీరాణి రంగానాయకమ్మగారు	గోపాలపేట	200
26	మ॥రా॥శ్రీ కొత్త బసిరెడ్డిగారు	పేరూరు	100
27	మ॥రా॥శ్రీ రాజాధర్మరాజగిర్‌జబహద్దరుగారు	హైద్రాబాద	8000
28	,, సుబ్బారెడ్డిగారు కలెకరు	చన్నపురి	25
29	,, పదిర చంద్రారెడ్డిగారు	చంద్రకల్లు	50
30	,, నానకురాంసాహుగారు	ఉస్మానగంజు	500
31	,, ఆర్. రామచంద్రారెడ్డిగారు		55
32	మ॥రా॥శ్రీ॥ ధర్మారెడ్డిగారు దే॥	ఆత్మకూరు	200
33	,, రాజావేంకటరామారెడ్డి బహద్దరుగారు	హైద్రాబాద	158-8-0
34	,, కేశవరెడ్డిగారు	ఆత్మకూరు	500
35	,, రాజరెడ్డిగారు	అల్లిపురం ఆత్మకూరు	500
36	,, గంగిరెడ్డిగారు	అమరచింత	990
37	,, వెంకటధర్మ చొక్కారావుగారు దే॥	జగ్త్యాల	1000
38	,, రాజాబీర్ భానగీర్జిగారు	హైద్రాబాద	2000
39	,, గడ్డంపల్లి రామచంద్రారెడ్డిగారు దేశముఖు	జాంబాగు	200
40	,, సురవరము రామకృష్ణారెడ్డిగారు	కర్నూలు	407
41	,, కృష్ణాజీనాయకుగారు	గాలిగూడెం	770
42	,, రాజానారాయణలాలు	హైద్రాబాద	1000
43	,, జస్టిసునగిరిరావుగారు	,,	500
44	శ్రీమహారాణిగారు	కొల్లాపురం (జటప్రోలుసంస్థానము	5000

రెడ్డి గ్రంథాలయమునకై సహాయమొసంగిన దాతలు.

1	మ॥రా॥శ్రీ॥ పింగళి వెంకటరామారెడ్డిగారు దేశముఖు	వడ్డెపల్లి	1000
2	ఆలీజనాబుమౌల్వీ అబ్దుల్‌రజాకు సాహెబుగారు	మహబూబునగర్	1000
3	,, ,, బీకాజీదాదాభాయిగారు అబ్కారి ముస్తాజరు		1000
4	,, బాబుఖాన్ సాహెబుగారు	సికింద్రాబాదు	1000
5	మ॥రా॥శ్రీ॥ నర్సాగౌడుగారు	నిజామాబాద	1000
6	,, పింగళి కోదండరాంరెడ్డిగారు దే॥	కంరాత్మకూరు	1000
7	,, గంగాభీషన్ మోహన్‌లాలుగారు	సికింద్రాబాద	1819
8	,, సిద్దంసెట్టి చంద్రయ్యముస్తాజర్ అబ్కారిగారు	,,	1000
9	,, ఘాంసీరాం సాహుకారుగారు		1000
10	,, వామన్ నాయకుగారుజాగీరుదారు	గాలిగూడెం	1000
11	ఆలీజనాబు నవ్వాబు దావూదలీఖాన్ గారు జాగీర్దారు		2000

రెడ్డి హాస్టలునకై రెండవ బంగ్లాను కొనిన సందర్భమున చందాలు నొసగిన దాతలు.

1	మ॥రా॥శ్రీ తడకమళ్ల సీతారామచంద్రరావుగారు మక్తేదారు	చేబ్రోలు	3000
2	మ॥రా॥ పింగళి వెంకటరామారెడ్డిగారు దేశముఖు	వడ్డెపల్లి	2000
3	గంగిరెడ్డిగారు	అమరచింత	3000
4	శ్రీమంతు రాజారామ దేవరావు బహద్దరుగారు	వనపర్తి	2000
5	,, రాజారాజేశ్వరరావు బహద్దరుగారు	దోమకొండ పెండ్లిసందర్భమున	1000 1000
6	,, పింగళికోదండరామారెడ్డిగారు దేశముఖు	కంరాత్మకూరు	2000
7	,, వేంకటలక్ష్మారెడ్డిగారు బారిస్టరు	హైదరాబాద	100
8	,, ముప్పిడి కృష్ణారెడ్డిగారి జరియా	వల్లపల్లి	270
9	,, పాల్వాయి లక్ష్మారెడ్డిగారు,,	బంగారుగడ్డ	150
10	,, కోడుమూరు పుల్లారెడ్డిగారు	జల్లాపురం	85
11	,, గిడ్డా రెడ్డిగారు	పుల్లూరు	235-4-0
12	,, నాయకు మహానందిగారు	రామపురం గద్వాల	100
13	,, గాడు లక్ష్మయ్యగారు	గద్వాల	100
14	,, ,, పెంటయ్యగారు	,,	100
15	,, పులిమామిడి నరసింహారెడ్డిగారు	భువనగిరి	50
16	,, పి. రామచంద్రారెడ్డిగారు దే॥	తొండ్లాయి	50
17	,, పి. అనంతారెడ్డిగారు	పావల్లి	20
18	,, యం. రాంరెడ్డిగారు		10
19	,, పత్తి సాయిరెడ్డిగారు		25
20	,, తుమ్మల వెంకటరెడ్డిగారు		60
21	,, దేశికాచారిగారు గుత్తేదారు		100

ఇంకను నితరదాతలపేరులు ఈపత్రికలో చేర్పబడకయుండ వచ్చును. ఏలయన నితరులద్వారా వసూళ్లయినందున మాకు వారిపేరులు సరిగా తెలియలేదు. కావున మాసోదరులు మహాత్వమును మన్నించి యిందు లోపముండిన మాకు తెలిపినచో ముందు నివేదికలో తప్పక ప్రచురించెదము.

గోలకొండపత్రిక
ప్రమాదూతనామ సం॥ భాద్రపద బ॥ ౧౩
శనివారము

రెడ్డిహాస్టలు వార్షికోత్సవము

నిన్న రెడ్డిహాస్టలు వార్షికోత్సవము మహారాజా సర్ కృష్ణప్రసాదు బహద్దరు ఎమినెన్సు ల్మనత్ గారి అధ్యక్షతను జయప్రదముగ జరిగినది. మహారాజా బహద్దరు రెడ్డి గ్రంథాలయమును కూడ తెరచిరి. భాషానిలయమునందుగల యమూల్య గ్రంథములను సుమారు అర గంటవరకు పరీక్షించిరి.

నిజాం రాష్ట్రాంధ్రుల చరిత్రయందు నిన్నటి దివసము సువర్ణాక్షరములలో లిఖింపబడగలదు. నిజాం రాష్ట్రాంధ్రులలో ఈ దశాబ్దమున విద్య సాంఘిక, ఆర్థిక పరిస్థితులలో అభివృద్ధి నొందినవారొక రెడ్డి జాతివారే. వీరి అభివృద్ధికి సంఘముయొక్క వ్యాంక్షమూ పరయున్నతి యని చెప్పవచ్చును. పలువురు రెడ్లు దేశముయొక్క వ్యవసాయమునకును, గ్రామ పరిపాలనమునకును, ముఖ్యాధారులు. ఈ విషయమునే ప్రభుత్వ సభాధ్యక్షులగు మహారాజా బహద్దరు విశదీకరించిరి. గ్రామ పటేళ్లు తమవిధ్యుక్త ధర్మములను తెలిసికొని ప్రజల సంరక్షణాభారము వహించవలయునని సూచించిరి.

ఈ దశాబ్దములో రెడ్లయందు జరిగిన విద్యాభివృద్ధికి ఈ రెడ్డివిద్యార్థి వసతిగృహము కారణముగాని వేరొండు గాదు. స్థలాంతరమున ప్రకటించిన నివేదిక వలన ఈ సంస్థ విద్యాప్రచారమున కెట్టి ప్రయత్నము సలిపెనో దానివలన నెట్టి లాభము కలిగెనో విదితము కాగలదు. గ్రామములందు విద్యావిహీనులైయుండి దేశముఖులు, పటేలు గిరిలు, ఉన్నవి చాలునని సంతృప్తి జెందితమవంటి వారికి విద్య అనవసరమని తలంచుకాలమున రెడ్డి జనసంఘము స్థాపింపబడెను. దీనివలన విద్యాభివృద్ధి కలుగజాలదని రెడ్డిప్రముఖులును, సంస్థానాధీశ్వరులును, చందాలువేసి విద్యార్థి వసతిగృహమును ౧౯౧౮ లో అద్దెయింటిలో స్థాపించిరి. మొదట సంవత్సరాదిలో ౬గురు విద్యార్థులుండ ఇపుడు ౧౫౦ గురు విద్యార్థులున్నారు. ప్రస్తుతము దాదాపు రెండులక్షల విలువగల సుందరమైన భవనముతోను, వసతిగృహమున కవసరమగు ఇతర పరికరములతోను తొమ్మిదివేల వివిధభాషల గ్రంథములతోను విరాజిల్లుచున్నది. ఇది ఆంధ్రులు—ముఖ్యముగ రెడ్లు— గర్వించదగిన విషయము.

విద్యార్థి వసతిగృహమునకు పలువురు ప్రముఖులు ధనసహాయము చేసినను, ఆ ధనమును సద్వినియోగపరచి, ఈసంస్థను ఇట్టియున్నతస్థితికి దెచ్చిన మహామహులును, రాజాబహద్దురు బిరుదాంకితులును, అగు వేంకటరామారెడ్డి కొత్వాలుబల్దాగారు. వీరు గ్రాత్రియనక పగలనక ఉద్యోగధర్మములను నిర్వహించిన పిమ్మట వారికి లభించిన కాలమునంతయు ఈపదమూడు సంవత్సరములనుండి ఈ వసతిగృహము నభివృద్ధిపరచుటకై వినియోగించిరి. ఎందరో విద్యార్థులకు ధనసహాయముచేసిరి. ఉన్నతవిద్య నభ్యసించుటకై విదేశముల కంపిరి. వీరువసతిగృహమును రెండుసారులైనను వీక్షించని దివసములేదని చెప్పగలము. నిజాంరాష్ట్రమునందే కాదు భారతదేశమందంతటను ప్రారంభింపబడిన కార్యములను, ఉన్నత స్థితికదెచ్చి చిరస్థాయిగ నొనర్చువారలు లక్షలకొలది ధనసహాయము జేయువారున్నారు, కాని ఎడతెగని కృషిసలుపువారు కొలదిమంది మాత్రమేగలరు. కొత్వాలు వేంకటరామారెడ్డిగారిని "రెడ్డిజాత్యుద్ధారకులు" అనిన తప్పు కానేరదు. ముఖ్యముగా రెడ్డిజాతి వీరి ఋణమును కొన్నిపురుషాంతరములకైనను తీర్చుకొనజాలదని ఘంటాపథముగ చెప్పగలము.

రెడ్డిగ్రంథాలయమునకు నూతనస్వరూపమొసగి, రెడ్డివిద్యార్థులలో ఆంధ్రభాషాభిమానము, స్వదేశాభిమానము, కలిగించినట్టి న్యాయవాదులును, పండితులును, ఆంధ్రమహాసభాధ్యక్షులును, నగు సురవరము ప్రతాపరెడ్డి బి. ఏ. బి. ఎల్. గారినిగూర్చి ఇచట నుదహరించకుండిన— నారీ పత్రికకు కొన్నాళ్లు సంపాదకులుగనుండిరని— వారియెడ ద్రోహముచేసిన వారమే యగుదుము. వీరు వసతిగృహమున పాదముంచుటకు మున్ను విద్యార్థుల స్థితిగతు లెట్లుండెనో మేము చూచియున్నాము. వాగ్వివాదసభ నెలకొల్పి విద్యార్థులలో వక్తృత్వమును అభివృద్ధిపరచిరి. నిన్న మహారాజాగారు తెరచిన గ్రంథాలయభవనమును వీరు వచ్చిన పిమ్మటనే ప్రారంభింపబడి పరిపూర్తియైనది. వీరు విద్యార్థులు మంచి అలవాట్లు అలవరచుకొనుటకు మార్గదర్శకముగ తమ జీవితమును గడుపుదురు. ఈ వసతిగృహ చరిత్రయందు వీరికి రెండవస్థానము కలదని చెప్పవచ్చును.

ఇంతియకాక ఈ వసతిగృహమును అభివృద్ధిపరచుటకై హైదరాబాదునందలి ప్రముఖులు కూడ సహాయపడిరి. వారి విద్యాభిమానమెంతయు ప్రశంసనీయము. ఈసంస్థ స్థాపించిననాటినుండి రెడ్లలో అధిక సంఖ్యాకులు విద్యావంతులు బయలుదేరిరి. అయినను ఈనాటి విద్యావంతుల సంఖ్య దేశాభివృద్ధికిచాలదు. ప్రతికుటుంబము విద్యయను భూషణముచే ప్రకాశింపవలయును. అపుడే యీ వసతిగృహ స్థాపనోద్దేశము పూర్తియగును. వసతిగృహ మునుము ధనవంతులకును, బీదలకును, అందరికిని అందుబాటులోనున్నది. బీదలనుండి సగము రుసుము మాత్రము గైకొనబడుచున్నది. కొందరికి ధనసహాయము చేయబడుచున్నది. పాఠశాల విద్యకు వెనుకబడియున్నవారికి వసతిగృహమునందు ప్రత్యేకోపాధ్యాయులచే విద్య గఱపింపబడుచున్నది. విద్యార్థుల ఆరోగ్యము కాపాడుటకు వ్యాయామాభ్యసనమున కేర్పాట్లు గలవు. ప్రత్యేక డాక్టరుకూడ నియమింపబడియున్నారు. ఇన్ని సౌకర్యములున్నప్పటికి రెడ్డిజాతివారు తమ బాలురకు విద్యగఱపింపకుండిన, వారిదే తప్పగును. వసతిగృహ కార్యనిర్వాహకులు బాలికలకుగూడ నిట్టి యేర్పాట్లు చేయుటకు సంకల్పించిరి కాని బాలికలతలిదండ్రులనుండి ఇంతవరకెట్టి దరఖాస్తులు రాలేదని వినుచున్నాము. ముందు కనీసము ౧౦ మంది బాలికలైనను వచ్చేవారుండిన బాలికల వసతిగృహముకూడ ఏర్పాటు చేయబడును.

ఈ వసతిగృహ కార్యనిర్వాహకులు ఒక రెడ్డిజాతి విద్యార్థులనేకాక వీరితోసమానులగు, వెలమ, నాయుడు మున్నగువారినికూడ ఇందు చేర్చుకొనుచున్నారు. ఇందు ౨౦ మంది వెలమ విద్యార్థులు కూడ ఇపుడున్నారు. వీరికికూడ విద్యార్థివేతనము లొసగబడుచున్నవి. దీనివలన ఈసంస్థ కార్యనిర్వాహకులకు తమ జాతివారేగాక సమిష్టిగా ఆంధ్రులఅభివృద్ధియు వీరి దృష్టియందున్నదని గలదని వేరుగా చెప్పనక్కరలేదు... చున్నది.

చివరకు మేమింతవరకు జరిగిన అభివృద్ధికి ప్రశంసించుచు ముందీవిద్యాసంస్థ చిరస్థాయిగ నిల్చుగాతయనియు, రెడ్లలో నూటికి నూరుమందిని విద్యావంతుల జేయుగాత యనియు కోరుచున్నాము.

మహాత్మాజీ జన్మదివసము

మహాపురుషుల జీవితములు సాధారణ ప్రజలకాదర్శప్రాయములు. ప్రజలు వర్ధంతులు జరిపి మహాపురుషుల గౌరవింతురు. భారతదేశమున నీయాచారము పూర్వకాలమునుండి వచ్చుచున్నది. శంకరాచార్య, రామానుజాచార్య మున్నగు మతాచార్యులయొక్కయు, రామ,కృష్ణ మున్నగు పురాణకాలపురుషులయొక్కయు జయంతులు భారతదేశమందంతటను ఇప్పటికిని జరుపబడుచున్నవి.

ప్రపంచమందంతటను ప్రఖ్యాతి గాంచినట్టియు అహింసాసిద్ధాంతముచే జయము పొందవచ్చుననియు, చాటిన మోహనదాసు కరంచంద్ గాంధీగారి ౬౨ వ జన్మదినము నిన్న తటస్థించినది. వీరు వృద్ధులైనను యువకోత్సాహముతో భారతదేశ స్వాతంత్ర్యమునకై తీవ్రమైన కృషి సలుపుచుండుటచే ప్రపంచము నందన్ని దేశములవారు ముగ్ధులగుచున్నారు. వీరిశాంతి సందేశమునకన్ని జాతులవారును జోహారు లొసగుచున్నారు. యుద్ధమువలన విసిగిన పాశ్చాత్యులు వీరి విధానమవలంబించుటకు తహతహ పడుచున్నారు. కొందరు పాశ్చాత్య మతాచార్యులు గాంధిజిక్రీస్తు అవతారమని కీర్తించుచున్నారు.

గాంధీజి దక్షిణాఫ్రికాయందును, భారతదేశమందును, చేసిన త్యాగమపారము. తమ సర్వస్వమును దేశమున కర్పించిరి. తుదకు భారతస్వాతంత్ర్యమునకు తమ ప్రాణములకూడ నర్పింపనున్నారు. ఈ మహోత్కృష్టపురుషుని, నిరాడంబరజీవి, త్యాగి, యోగియొక్క జీవితము ప్రపంచమునందలి అన్ని దేశములవారికిని, అన్ని జాతులవారికిని, ఆదర్శప్రాయముగ నున్నది. వీరి శాంతి సందేశమువలన ప్రపంచములో ముందు యుద్ధభయముండజాలదు. సర్వేశ్వరుడు వీరికి ఆయురారోగ్యముల నొసగి, భారత స్వాతంత్ర్యమునకు పాటుబడుటకు సహాయపడు గాత!

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

మచిలీపట్టణపు ఆంధ్రబ్యాంకు శాఖయొకటి కరివిడ్పిబజారులో ౨౯ వ తేదీనాడు స్థాపింపబడును

క్రెంచ్ గారు

మాలుశాఖా మంత్రులగు క్రెంచ్ గారు నిన్నటి దినము సాయంకాలము బేగంపేట స్టేషనునుండి బొంబాయి కేగిరి. అక్కడనుండి వీరు ఇంగ్లాండునకేగుదురు

ఇప్పుడే చేరిన వార్తలు

వేమవరపుము ఆంధ్ర పత్రికాధిపతులగు కాశీనాథుని నాగేశ్వరరావు గారిని రంగయ్య నాయుడు [illegible] జైలునుండి విడుదల చేయబడిరి.

[illegible] విడుదలచేయబడిరి

ఊహాపోహప్రపంచము—రష్యావిద్యాభివృద్ధి—బలవంతపుబ్రాహ్మణార్థము—చేయవలసినదేమి—రౌండు టేబిల్ సభ—మారువేషము—సభ పెద్ద

రష్యాయందు సోవియటు ప్రభుత్వము మొదలైన నాటినుండి విద్యావిషయమున ఎన్నో ప్రయత్నములు జరిగినవి. నిజాంరాష్ట్రమున నూటికి ముగ్గురు చదువు వచ్చినవారు కలరేయని దుఃఖించువారలకు రష్యాయందలి విద్యావిషయము కొంత తెలిపిన బాగుండునని నిన్నటిదినము నామనస్సునకు తట్టినది. ఈరాష్ట్రమున చదువువచ్చిన వారివలెనే రష్యాయందుండిరి. సోవియటు ప్రభుత్వ మంగీకరించిననాడు, సరస్వతి నిజబలమును గట్టిపడినదని చెప్పవచ్చును. విద్యావిషయమున మన ప్రభుత్వము ధనము వెచ్చించుచున్నది. సోవియటు ప్రభుత్వమును అదేవిధముగా చేయుచున్నది. అయిన తారతమ్యమేమి?

* * * *

చదువవచ్చిన వారి సంఖ్య

ప్రస్తుతము వారియందు నూటికి 70 గురు చదువు వచ్చినవారైనారు. మనయందు ఖాస్గీపాఠశాలల శాసనము వలన అసలు సందేహము తక్కువైరో కాశీనాథరావు వైద్యగారిచే ప్రజాపక్షద్వితీయ మహాసభలో నొసగిన ఉపన్యాసమువలన తెలియనగును. అయినను ఈశాసనము రద్దుపరచవలెనని విద్యాశాఖవారికి తోచకున్నది. కాని రష్యావారు మాత్రము క్రీ. శ. 1935 లోపుగా ప్రతిశతి నూర్గురు విద్యావంతులుగా నుండవలెనని ప్రబల ప్రయత్నముల చేయుచున్నారు. వారు జయమొందిరే తీరుదురు.

* * * *

ఖాస్గీపాఠశాలలు

ఖాస్గీపాఠశాలలపై గల ఆంక్షన్యాయమైన దేయని రహబరు, సుభేదక్కన్ మన్షూర్ పత్రికలు తెలుపుచున్నవి. ఇట్టినిర్బంధము అన్ని పాఠశాలలలో ఒకేవిధమైన పద్ధతులును, పాఠ్యగ్రంథములును ఉండుటకై చేయబడినదట. కానివేరొండు యుద్దేశము విద్యాశాఖకు లేదట. ఈపాఠశాలలగూర్చి వేరొక యుద్దేశము విద్యాశాఖ కుండగూడదని యేనాఅభిప్రాయము. అయినను ఒకవిషయమిచట విచారింపదగియున్నది. విద్యాశాఖ పఠనావళిఅన్ని తరగతులవారికిని అనుకూలముగనున్నదై యుండినచో విద్యాభివృద్ధియగుచుండెడిదే.

* * * *

బలవంతపు బ్రాహ్మణార్థము

విద్యాశాఖ పఠనావళి గ్రామప్రజలకు రుచించుటలేదు. వారు తమబాలురకు గ్రామవ్యవహారములకుపయోగపడు విద్యనేర్పుటకై కోరెదరు. కాని గ్రామములను విడచి పట్టణములకు బోవుటకు ప్రోత్సహించు విద్యకాదు. అదియైనను వారికి తీరికసమయములో చెప్పవలయును. వర్షాకాలమారంభమున, చేలకోతల సమయమున, కృషీవలుల కధికముగ పనియుండును. కుటుంబమునందలి వారందఱును కలసి సకాలమునకు విత్తుటమున్నగు పనులుచేయుదురు. ఆకాలములో తల్లిదండ్రులు తమ బాలురను పాఠశాలలకు తోలరు. ఉపాధ్యాయులు మొరపెట్టుకొనిన నేమిలాభము? ఇది ఉపాధ్యాయుల బుద్ధిమాంద్యమును వెల్లడించునేకాని రైతులకు విద్యపై అభిమానము లేదని రుజువుచేయదు. వేసవికాలములో—వ్యవసాయకులకు తీరికసమయమప్పుడు—పాఠశాలలు మూసియుండును. అందుచే వారిబాలురు వీధులలో గంతులువేయుచుందురు. కనుకనే రైతులు గ్రామములలో ఖాస్గీపాఠశాలలను స్థాపించుకొందురు.

* * * *

చేయవలసిన దేమి!

విద్యాశాఖవారు ఖాస్గీ పాఠశాలలపై గల నిర్బంధమును తొలిగించ వలయును. అటుల చేయుటకు వీరు సమ్మతించలేని గ్రామములలోని ప్రాథమిక పాఠశాలలును, రైతులకు తీరికయుండు సమయమున నేతెరచి వారికనుకూలించు విద్య నేర్పవలయును. ఇప్పటి ప్రాథమిక విద్యా విధానమెంతమాత్రము బాగులేదు. దీనిని దేశ కాలపరిస్థితులననుసరించి వెంటనే సంస్కరించ వలయును ప్రతిగ్రామమున కొక ప్రాథమిక పాఠశాల నెలకొల్ప వలయును. ఉన్నత విద్యకై ప్రాథమిక పాఠశాలల తొలగించుటచే ఎంతయో నష్టము కలుగుచున్నది. ఈరెండుసంస్కరణములు విద్యాశాఖవారు ప్రవేశపెట్టినచో ప్రజలు సంతోషమువెచ్చించి ఖాస్గీపాఠశాలలను స్థాపించుటకై పూనుకొనరు. ప్రభుత్వము వారే అవసరపూర్తి చేయుచున్నారు తమకాలమును, ధనమును, ఇతరకార్యములపై వినియోగించెదరు.

* * * *

రౌండు టేబిల్ సభ

ఈ సభ నవంబరు నెలలో జరుగునట. రాజప్రతినిధి గొప్పబిరుదులు కలవారిని, సామ్రాజ్యము అవిచ్ఛిన్నముగనుండునట్లు సహాయము చేయువారిని—జోహుకుంలను—ప్రతినిధులుగ నామినేటుచేసెను. వీరిసంఖ్య ౫౦. వీరిలో సంస్థానముల ప్రతినిధులు దాదాపందరును లండన్ పయనమైరి. ఇతర బ్రిటిషు ఇండియాప్రతినిధులు మిగిలియున్నారు. ఈ ప్రతినిధులు ప్రజలతరపువారేనా అనునదియే విచారణీయాంశము. ఈ హిందూ మహమ్మదీయ ప్రతినిధులలో కొందఱు మితవాదులును, జాతీయవాదులును, గలరు. ప్రజాప్రతినిధులు కాంగ్రెసువారేకాని మరియేపార్టీవారును కాజాలరు. కనుక ఈరౌండుటేబిల్ సభలో చర్చింపబడు విషయములును, ఆమోదింపబడు అంశములును, ప్రామాణ్యము బడయజాలవు.

* * * *

మారువేషము

మితవాదులు తమ అభిప్రాయములను ఎప్పటికప్పుడే మార్చుచేసికొను యలవాటుకలవారు. పూర్వము తెల్లకమిషన్ నియామకము జరుగగ దానిని బహిష్కరించుటకు కాంగ్రెసు వారితో చేతులుగలిపిరి. ఈ కమిషన్ నివేదిక ప్రకటింపబడినపిమ్మటగూడ తమఅనమ్మకమును వెలిబుచ్చిరి. ఇంతలో రౌండుటేబిల్ సమావేశసూచన బయలుదేరగ ప్రభుత్వముతో సహకారము చేయుటకు పూనికొనిరి. కాని కాంగ్రెసువారు పాల్గొనవలయునని తెలిపిరి. ఇంతలో ప్రభుత్వమువైపు ఏపార్టీవారైనను లేరని చింతిలి ప్రభుత్వమువారు క్రొత్తవారితో వదొక్కిరి. రాజప్రతినిధిగారు అసెంబ్లీయందొక యుపన్యాసము గావించిరి. దానిచే సంతుష్టులైన మన మితవాద నాయకులు లండన్ నగరమునకు పయనమగుట కంగీకరించిరి. ఆయుపన్యాసమువలన వారికి భారతదేశమునకిప్పుడే స్వాతంత్ర్యము లభించినట్లే తోచినది కాబోలు. లేనిచో వీరు కాంగ్రెసువారు పాల్గొనకున్నను సభకు పోవనుద్యుక్తులు కాకుండెడివారు.

* * * *

జరుగున దేమి?

రౌండుటేబిల్ సమావేశము కాంగ్రెసువారు పాల్గొనకున్నను నవంబరు నెలాఖరులో యెట్లులైన జరిగితీరును. అందు సైమన్ నివేదిక చర్చకై పెట్టవచ్చును. భారతీయ ప్రతినిధులు నిరాకరించవచ్చును. బ్రిటిషు ప్రతినిధులు సమర్థించవచ్చును ఈ సందర్భమున మౌలానా మహమ్మదలీ సా. వంటి కర్తలు గంటలకొలది యుపన్యసించవచ్చును. కొన్ని విషయముల నాలోచించుటకు ఉపసంఘములు నెలకొల్పబడవచ్చును. ఈకథా కలాపము జరిగినపిమ్మట సైమన్ నివేదిక ఏవో మార్పులతోనో అంగీకరింపబడవచ్చును. దానిపై సప్రూ, శాస్త్రీ, అయ్యర్, మూంజె మున్నగు నాయకులు నిప్పుల గ్రక్కుచు మోసపోతిమని విచారించవచ్చును. పండిత మదనమోహన మాలవ్యాగారు పశ్చాత్తాపపడినట్లు వీరు కూడ తామవలంబించిన పద్ధతులకు చింతిల్లవచ్చును.

* * * *

సభ పెద్ద

ఇపుడు బ్రిటిష్‌పత్రికలీ సభకు అధ్యక్షు లెవరుండవలయునని చర్చించుచున్నవి. లిబరల్ పార్టీకి జెందినట్టియు, ఉప్పుచట్టమును భారత దేశములో ప్రవేశపెట్టినట్టియు, పూర్వపుమంత్రియగు లార్డులాయెడ్ జార్జిగారే అన్నివిధముల అధ్యక్షపీఠ మలంకరించుట కర్హులని కొన్ని పత్రికలును; కాదు ప్రధాన మంత్రులగు మెక్డానాల్డుగారు తగినవారనియు కొన్ని పత్రికలును అభిప్రాయ మొసగినవి. కాని నిన్న సాంకీప్రభువు పేరు ఎత్తుకొనబడినది. రేపు ఎవరిపేరు సూచింపబడునో సభవలన మనకంతగా లాభములేనప్పుడు సభ కధ్యక్షులెవరున్నను నష్టములేదు. కాని బ్రిటిషు సామ్రాజ్యమును స్థిరపరచునట్టియు తియ్యనిమాటలు చెప్పి లొంగదీయునట్టియు, వ్యక్తి అధ్యక్షుడుగా నుండుట శ్రేయస్కరమని నా అభిప్రాయము. లేకున్న శాస్త్రీ, మహమ్మదలీవంటి వక్తలు, అధ్యక్షులను ప్రతినిధులను, కట్టిపెట్టుదురు. కనుక మంచి వాకచక్యముకల వాడుండవలయును.

'యుగంధరుడు'

దాసబోధ

చిత్రపటాలంకృతము ... పుటలు

శ్రీ శివాజి చక్రవర్తిగారికి ప్రత్యేకించి మహర్షి శ్రీసమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తెలుగు వచనము, శ్రీ శివాజి నిత్యము పఠించిన పవిత్రగ్రంథము. ఇందు రాజనీతి, వేదాంతము, లోకజ్ఞానము, పరమాత్ముని దర్శించు రీతి, మోక్షము, మున్నగు నపూర్వాంశములు గలవు. ... గాంధి, తిలకు మున్నగు మహాత్ములు ప్రశంసించిన గ్రంథరాజము మానవ జీవితమునకి గ్రంథరాజము సర్వవిధముల మార్గదర్శకము కాగలదు. ఇందులేని అంశములేదు కాకతీయ గ్రంథమాలలో నిది నాలుగవ కుసుమము వెల పోస్టేజికాక రు 4—8—0 లు మాత్రమే ... ప్రతులకు వలయువారు కాకతీయ గ్రంథమాల, వరంగల్లు అని వ్రాయవలెను.

ఆంగ్లదేశమున మహాపురుషుల కొఱత

రాజకీయ నాయకులలో ఉత్తమోత్తములు లేరు

అన్ని శాఖలయందు ముదుసలులే కనబడుచున్నారు

ఏ. జి. గార్డినర్ గారు "జాన్ బుల్" పత్రికలో నిట్లు వ్రాయుచున్నారు.

అమెరికా సంయుక్త రాష్ట్రములు స్వాతంత్ర్యమును స్థాపించిన తరువాత రెండు సంవత్సరములకు రాష్ట్రముల నన్నిటిని కలియదీసికొని పోవు మహానాయకుడు లేకపోయెను. అందుచే నూతనముగా స్థాపింపబడిన ప్రజాస్వామ్యము విచ్ఛిన్నమగునట్లు కనబడెను. అప్పుడు ఉత్తర అమెరికా ఖండ వాసులు నాయకు నొక్కని తమకు ప్రసాదింపవలసినదని బ్రహ్మం లింకన్ గారిని వేడిరి. ఆకాలమున అమెరికా వాసులు కోరిన కోర్కెను ఈకాలము ఆంగ్లేయులుగూడ కోరుచున్నారు.

మానసికశక్తిగల మహాపురుషులు కావలసిన యావశ్యకము యిప్పటికంటె నెప్పుడును హెచ్చుగా నుండియుండలేదు. మహాయుద్ధానంతరము ఉత్పన్నమయిన సమస్యలును ఆపత్తులును అసంఖ్యాకములుగా నున్నవి. వస్తు నిర్మాణమే తారుమారగుచున్నది. చిత్తప్రవృత్తులును, కర్మాచరణ పద్ధతులును పూర్తిగా మారిపోయినవి.

పూర్వ్యద్యములని తలపబడిన సిద్ధాంతములును పద్ధతులును నూతన భావములచే పెకిలింపబడినవి. వాణిజ్యము క్రొత్త మార్గముల జొచ్చినది. శాస్త్రవిషయముల యందును, నైతిక విషయములయందును, శీలమునందును మార్పు లేర్పడినవి.

రాజకీయకక్షలు విచ్ఛిన్నములైనవి. ఒకప్పుడు ఆవలము లవియు మార్పుచెందజాలవనియు నూహింపబడిన మతముల యందును, సంస్థలయందును మార్పు కలుగుచున్నది. ఏదిచెప్పిన నద్దానిని ప్రజలు నమ్ముటకు ప్రమాణములు చూపవలసినదని కోరుచున్నారు.

ఒకరుచెప్పినదానిని గుడ్డిగా నమ్మక సత్యమును తమంతటదామే కనుగొనవలెనను ఆసక్తి ప్రజలయందు వ్యాపించినది. చరిత్రయే పూర్తిగా మారునట్టి సమయ సంధియందు మనమున్నాము. ఈ మహాప్రయత్నమునందు తోడ్పడగలట్టి మహాపురుషులుండవలసిన ఆవసరము కలదు. కాని అట్టి శక్తిసామర్థ్యముల కలవారు అలసత్వము లేనివాడు ఒక్కడైనను కానరాడు.

వాణిజ్య వ్యాపారములయందు జూచినను రాజకీయ మత సాంఘిక విషయములందు గాంచినను సారస్వత కళా శాస్త్రములయందు లెక్కపెట్టినను తుట్టతుదకు వ్యాయామ క్రీడలయందు గాంచినను సామాన్యులేయున్నారుగాని ఉన్నతులు కానరాకున్నారు. ప్రజలను మహాకార్యములకు పురికొల్పు నాయకశ్రేష్ఠులు అభావమయిరి.

రాజకీయ నాయకులలో నుత్తమోత్తములు లేరు. గ్లాడ్‌స్టన్ డిస్‌రాలీ పాలిస్‌బరీ మున్నగు మహానాయకులవలె ప్రజల గౌరవమునకు పాత్రులగువారుగాని వారి తెలివితేటలవలన ప్రజల కౌత్సుక్యోత్సాహములను గలుగజేయువారుగాని లేరు. ఇట్టి నాయకులు లేకపోవుటవలన పార్టీలు విచ్ఛిన్నమగుచున్నది.

క్రైస్తవ దేవాలయములలో నొసంగు మతోపన్యాసము లనువిని శిరస్కరించు కొర్కెచే నసంఖ్యాకులగు ప్రజలు దేవాలయములకు దర్శించుచున్నారు. కాని యిప్పుడు యొంతుంగ బోధోపన్యాసములవలన ప్రజలకు ఆత్మతృప్తి యేమియు కలుగుటలేదు. పూర్వమువలె ప్రోత్సాహము మతోత్సాహము కలిగించు వ్యక్తియుండు గాని బిద్దప్పలుగాని కనబడరు.

వాణిజ్యములస్థితి యిట్లాయేయున్నది. ఈ సంవత్సరము మధ్యవర్తికి వాణిజ్య వ్యవహారములయందు కలిగిన మహా నష్టమునకును దేశమునకు కల్గినదానికన్న స్థితి [illegible] [illegible]

యుద్ధము ముగిసినతరువాత ఆంగ్ల సారస్వతమునందును సంగీతమునందును క్షీణత్వము పరిస్ఫుటమగుచున్నది.

మనము యితరులకు నేర్పిన వ్యాయామ క్రీడలయందు గూడ మనకంటె యితర దేశస్థులు మించుచున్నారు. గోల్ఫు ఆటయందు ప్రథమస్థానము అమెరికావారగు బాబీజోన్సు గారికి టిల్‌డెన్, హెలెన్ విల్సు (అమెరికా) గారల కలిగించినది. బిలియర్డ్సునందు ఆస్ట్రేలియావారు గెలుపొందిరి. క్రికెట్ పోటీయందు ఆస్ట్రేలియావారగు బ్రాడ్‌మెన్ గ్రిమ్మెట్ గారలకు పోటీయగువారు ఆంగ్లదేశములో లేరు.

దీనివలన నేమి తెలియుచున్నది. ఉత్తమమైన సంభూతులను క్రమేణ కోలుపోవుచున్నామా? ఇతరజాతుల కందిన్ని విషయములయందును మనము అధోగతియందు పడిపోవుచున్నామా? లేక యీస్థితి తాత్కాలికమేనా? ఇకముందు ఈనీతి తొలగి మరల మహోన్నతులగు నాయకులు మనకు లభించెదరా?

నేషనల్ అసెంబ్లీలో ఆంగ్ల పార్లమెంటు సభ్యుడగు మేజర్ నాతన్, గతించిన మహాయుద్ధములో నుత్తమోత్తములగు వారు చచ్చిపోవుటవలన నీస్థితి యేర్పడెనని యభిప్రాయపడుచున్నారు. యుద్ధము జరిగిన నాలుగు సంవత్సరములలో జాతికి అలంకారప్రాయముగా నుండదగిన యసంఖ్యాకులగు యువకులు అకాల మరణము నొందిరి. ఆనేక లక్షలు ఆవటివారైరి.

యుద్ధములో యువకులు చాలమంది చనిపోవుటచే నిప్పుడు బ్రతికియున్న నాయకశ్రేష్ఠులందరు యుద్ధమునకు పూర్వమే కీర్తి సంపాదించియున్నవారైయున్నారు. యుద్ధానంతరము యువకులగువారు కార్యభారమూనుటకు జాలినగా బూనుకొనుటలేదని చెప్పుట కసత్యము కానేరదు. సర్ జాన్ సైమను, చేంబర్లేన్ మున్నగువారు కొద్దిమంది లేకపోలేదు, కాని ౪౦ సంవత్సరముల వయస్సులో తమ అభినవ విషయములో జొచ్చి 60 సం॥రములవరకు కృషిచేయు తరము ఒకటి లేకుండపోయినది.

ఇందువలన ఫలితముగా ప్రతిశాఖయందును ముదుసలులు కనబడుచున్నారు. మన రాజకీయవేత్తలు ముసలివారైరి. కంపెనీలలో డైరెక్టర్లు అందరు ముసలివాళ్లే.

ఈ ముసలివారు కేవలము వయస్సునందే వార్థక్యము ప్రకటించుటలేదు వారి ప్రపంచమే వేరు. వారి భావములే వేరు. యుద్ధమునకు పూర్వము వారు అనుభవమును పొందిరి. యుద్ధానంతర ముత్పన్నమయిన నూతన పరిస్థితులయందు యిముడుట వారికి చాల కష్టమగుచున్నది.

వారి జాగరూకత లాభదాయకమే. కాని యువకుల శక్తిసామర్థ్యములు ఉత్సాహము ఉన్నతాశయములు, కష్టసాధ్యములగు పనులను నిర్వహింపవలెనను ఆసక్తిగూడ యావశ్యకమే.

ఈ గుణములు లేకపోవుటవలననే ప్రస్తుత దీనదశ మనకు సంప్రాప్తమయినది. ఈస్థితిమారి యువకులు హెచ్చుగా నాయకత్వము వహించునట్టి యేర్పడవలెను. రాజకీయరంగమునందును, వాణిజ్య పరిశ్రమ సంబంధములగు విషయములయందును యువకుల యుత్సాహము పరిస్ఫుటము కావలెను. మనదేశమునట్లు నూతనముగ ప్రపంచములో ప్రవర్తించుటకు నూతన సాధనములు కావలెను.

ఈ సాధనములు మనకిప్పుడే గన్పట్టుచున్నవి. యుద్ధములో చనిపోయినట్టియు మడ్డలుతెచ్చియు మహాశయుల స్థానముల నలంకరించుటకు ఉత్సాహము శక్తిసామర్థ్యములు, నూతనభావములుగల యువకులు వచ్చుచున్నారు. వారికి నాహ్వానించి పెద్దోద్యోగుల స్థానముల వారిని ప్రతిష్ఠించుట యావశ్యకము.

ముందు కర్తవ్యము

మన దేశములో ప్రస్తుతసమయమున దుస్థితియేర్పడియున్నను దేశము క్షీణించుచున్నదనిగాని ఆంగ్లదేశము ప్రపంచమునకు నాయకత్వము వహించు దగిన రోజులు పోయినవనిగాని నేను నమ్మజాలను.

యుద్ధమువలన నితరజాతులవారిలో కలిగిన మార్పుకంటె ఆంగ్లేయులలో కలిగిన మార్పు హెచ్చుగానున్నది. ఒక శతాబ్దమునకు పైగా ప్రపంచమును స్వంత ఆస్తివలె అనుభవించిన ప్రజలకిపుడు లోకములో బలహీనమగు స్థలము చూపినది.

యుద్ధమువలన పోటీచేయు భావము వృద్ధియైనది. మనస్థితిని చక్కబెట్టు మహాకార్యమును యుద్ధము మనకు తెలిపినది. యుద్ధము లేనిచో నిది మనకు తెలిసియుండెడిది కాదు.

పూర్వమునందు మనకు ఘనతను చేకూర్చిన ధైర్యోత్సాహములవలనను బుద్ధిబలమువలనను నీమహాకార్యమును సాధ్యమగును. కాని ఈకార్యము ముదుసలిమీద నాధారపడలేదు. యుద్ధమునకు పూర్వము తమయొక్క అనుభవము సంపాదించి వయస్సులోను భావములయందును వార్థక్యమును పొందినవారు యీకార్యమును సాధింపలేరు. నూతనభావ పూరితులై కష్టసాధ్యములగు కార్యములను సాధింప నుద్యుక్తులైయున్న యువకులే యీకార్యము సాధింప సమర్థులు.

బకాసుర కాలస్థితి

గతసంచిక తరువాయి

చచ్చుటకు సంసిద్ధులగువారు క్రయమునకు దొరకుచుండిరి

ఏకాకుడై నియమానుసార మాహార మంపకున్నచో వేత్రకీయ గృహస్థానమున మొఱపెట్టుకొనక పంపనివా రింద్రుల వారిని శిక్షించుచుండెను. (ఇప్పటికలంటి రాచార్యా ములవలె) కావున నగరవాసులు మరణాలకొనితద్బాధనుండి విముక్తి యగుమార్గము క్రింది బ్రాహ్మణవాక్యములవలన తెలియుచున్నది

"సోయమస్మాననుప్రాప్తో వారఃకులవినాశనః భోజనం పురుషస్త్వేకః ప్రదేయో వేతనంమమ ॥౧౫॥ న చ మే విద్యతే విత్తం సంక్రేతుం పురుషం క్వచిత్॥"

మ భా ఆ ఆ ౧౬౨

ఇప్పుడు మరల పెండ్లి చేసికొనుటకై బాలికలు లభించినట్లే అకాలమున రాక్షసునికి భోజ్యమునకై మనుజులు క్రయమునకు దొరకుచుండిరి ఇది యెంత వింతయో?

ఆహారమంపని వారికి శిక్ష

తస్యై మాహుయ ఏకేచిద్యతంతి ప్రశమాయ్యచిత్ సభృత్యా సపుత్రదారాన్ భక్షయత్యేవ ॥౭॥

మ భా ఆ ఆ ౧౬౨

ఐకమత్య రాహిత్యము

సుమారు పదమూడు సంవత్సరములుండియు రాజధాని సమీపమునుండియు కొలదిపరివారముతోనున్న ఒకని అన్యాయమునకు ఎదురుకొనక ప్రజలు పెనగొనుచుండిరన వింతగాదా! నగరవాసులలో ఐకమత్యమును పురిగొల్పి ఒక్కొక్కడొక గడ్డిపరకనైన వాని నెత్తిపై వేసిన అట్టె అణగిపోవువాడేగదా? వీరి ఐక్యమత్యమేది? అందరు హతాశులైరి

"న తస్య ... ఏకమ ... ద్యం మా ... ప్యాపోహితుమ్॥ ౩౧॥" మ భా ఆ ఆ ౧౬౨

ఈనాటికి మేటికిని దూరపుపుర క్షిత్రేయుండెను మనుష్యుని శక్తి అల్పము రాక్షసులు బలులు

బకాసురునివద్ద శాస్త్రాస్త్రములేమియులేవు సృష్టి యుద్ధము సేయువాడు అట్టివాని పట్టుపల్లెడొక్కపోటున చీల్చివైచు అట్టిచో వింతపెద్దనగరమున వేలకొలది మల్లురెందరో! వారందరేకమై మనమును లేకుండిరి, వీరందరు బలులా! కాదు కాదు ఐకమత్యము వీరిలో నచ్చునకైన లేకుండెను పిరికివారు

రాక్షసులు నిర్వీర్యులైరి

తతః ప్రభృతి ... ద్విపాదో మందిరే ... ప్రతీక్షాం ... ॥౧॥

తేన ... బ్రాహ్మణప్రతిపాలనార్థా ... పరిచారక ॥౨॥

తాన్యకాని ... ప్రమాణాంతరాః పాండవ ... వేదమత్॥ ౩॥

... భూయో ... కస్మైచిత్ ... ॥ ౪॥

తస్యతద్వచనం శ్రుత్వా నిర్ణయం ... ఏవ మస్త్వితి ... సమయం చ తం॥ ౫॥

తతః ప్రభృతి ... సౌమ్యానిభారత నగరేషు ... ॥౬॥

మ భా ఆ ఆ ౧౬౫

భీముడు బకుని చంపినంతట కాకని కర్ణాటకాద్యనివివి రాక్షసులు తత్తరపడి నిర్వీర్యులైరి వారికి ఏమియు తెరువు పెట్టి ఇకముందు మీకట్టి యన్యాయమునొనర్పిన నిర్మూలనము గావించెదనని గొప్పయుపన్యాసమిచ్చి చెప్పినది నాటగోలె నగరవాసులిచ్చు అహారముతోడనే తృప్తినొందుచుండిరి తరువాతివారలు పురములైరి. కొన్నివిద్యలకై ... ప్రస్తుతమంతకు సామాజికముగనుండిన మనుష్యులు ... దూరమగుటను

కరీంనగరము జిల్లా విద్యాపరిస్థితులు

(శివరాంభట్ల రామకృష్ణారావుగారు)

ఈ జిల్లాలో కరీంనగరము, పర్కాల, హుజూరా బాద జగిత్యాల సిరిసిల్ల సుల్తానాబాద మహాదేవపురము అను 8 తాలూకాలు గలవు. గోదావరినది మహాదేవపురము సుల్తానాబాదు జగిత్యాలతాలూకాల చివరభాగములలో ప్రవహించుచున్నది ధర్మపురి వేములవాడ మంథని కాళేశ్వరము మున్నగు సుప్రసిద్ధస్థలములు ఈ జిల్లాలో గలవు. సుప్రసిద్ధకోటయును గలవు సేములవాడ భీమకవి ఈజిల్లా లోనివాడే కరీంనగరము మానకొండూరులోని వెండితీగెల పని కోరుట్లలోని కొడిదములు అంబాలలోని జంపఖానా మొదలగునవి దేశీయపరిశ్రమలలో పేర్కొనదగినవి. ఈజిల్లా వైశాల్యము 5722 చదరపుమయిళ్ళు జనసంఖ్యసుమారు ౧౨81687 ఇందులో హిందువులు మూడుభాగములు కలరు జిల్లామొత్తమున కొక ఉన్నత పాఠశాలయు 7 మాధ్యమిక పాఠశాలలును కలవు. ప్రాథమిక పాఠశాలలు ఇవ్వాళ్ల ది లోకల్ ఫండు అజ్మాయిషు స్త్రీబాలికా పాఠశాలల మొత్తము సుమారు 500 సుల్తానాబాద తాలూకా యొకటి మాత్రము మాధ్యమిక పాఠశాల లేనిలోపము కలిగియున్నది సుమారు 1200 గ్రామములుగల జిల్లాలో పాఠశాలసంఖ్య 500 ఉండుట శోచనీయము ప్రభుత్వమువారు పాఠశాలల నభివృద్ధి చేయుదురు గాక!

ఇచ్చటి ప్రాథమిక పాఠశాలలన్నిటిలో సామాన్యము గా 8వ తరగతివరకు కొన్నిచోట్ల నాల్గవ తరగతివరకు మాతృభాషయందే విద్య గఱపబడుచున్నది హిందూదేశా ధ్యాయులను పదిసంవత్సరములనుండి ప్రభుత్వమువారు ఓరుగల్లు ఆంధ్రబోధనశ్యాపన పాఠశాలకు పంపుచున్నారు ఇదెంతయు సంతోషదాయకము ఈపాఠశాల ఈజిల్లాకేకాక ఇతర తెలుగు జిల్లాలకన్నిటికిని సాధకారిగానున్నది ప్రభుత్వమువారు దీని యభివృద్ధిని గృత్కపరమున నుంచుకొనెదరు గాక!

గ్రామపాఠశాలలందు ప్రభుత్వ విద్యాప్రణాళిక ప్రకారము విద్య గఱపబడుచున్నది ఈ ప్రణాళిక గ్రామ పరిస్థితుల ననుసరించిలేదు కనుక ఉపాధ్యాయులకు బోధనమువారి మెప్పునొందుటయు ప్రజల మెప్పుబడయుటయు దుస్తరముగా నుండును ఇటువల ప్రజాపక్షవిద్యామహాసభవారు తీర్మానించిన ప్రకారము గ్రామపాఠశాలల ప్రణాళికయందు తగు మార్పులు చేయువలయును లేనిచో విద్యాప్రచారము కాజాలదు

ఈ ప్రాంతము ప్రజలు పిరికిపందలు జ్ఞానహీనజ్ఞానశూన్యులు కేవలము గ్రామాధికారుల హస్తగతమయి యుండురు దీనికి కారణము విద్య లేకుండుటయే ప్రణాళిక యందు తగు మార్పులుచేసి ప్రాథమిక విద్య నిర్బంధము గావించినచో ప్రజలలోగల అజ్ఞానాంధకారము రూపుమాయుననుటకు సందేహములేదు దేశీయ పరిశ్రమలనభివృద్ధిచేయు టవసరము రానురాను అవి నామమాత్రావశిష్టమయి పోవుచున్నవి దొరతనమువారు దేశీయ పరిశ్రమలుగల తావులందు సాంకేతిక పాఠశాలల నెలకొల్పివాని నభివృద్ధికి తెచ్చెదరుగాక!

(రావుగారు తమజిల్లాస్థితిగతులు వ్రాసిపంపినందులకెంతయు కృతజ్ఞులు విద్యాభిమానులు ఇతర జిల్లాలగూర్చి వివరముగ తెలిపెదరుగాక! సంపాదకుడు)

పటేల్ పట్వారీ సంఘము

౧౩౩౭ ఫసలీ ఇస్ఫందియారు నెలలో నల్లగొండ యందు పటేల్ పట్వార్ల సంఘము స్థాపింపబడెను ఈ సంఘము చేయవలసినంత పని చేయజాలకపోయినను పటేల్ పట్వార్లను మేలుకొలుపుటకు యథాశక్తి పాటుపడుచున్నది ఈ సంఘము నెపుడ నల్లగొండ గ్రంథాలయ వార్షికోత్సవ సమయమున ౧౩౩౭ ఫ లో పండిత కేశవరావు హైకోర్టు వకీలుగారి యాధిపత్యమున జరిగిన సభయందు ఈ సంఘ నియమములు తెలుగులో నచ్చొత్తించుటకు తీర్మానింపబడెను

ఈమధ్య హైదరాబాదునందు అంజుమనె జమీందారాన్ ... మాలికె మకాన్ పేర నొకసంఘము స్థాపన జరిగినది ఆసంఘమువారి ముఖ్యోద్దేశము మాల్గుజార్ల హక్కులను భద్రపరచుటయై యున్నది ఈ సంఘమునకు దోడ్పడుటకు ప్రతిజిల్లాయందు నొక యుపసంఘము మేర్పడినయెడల దేశమందలి జమీందార్లకును పటేల్ పట్వార్లకును మేలు కలుగును

పైజెప్పిన ఉభయ సంఘముల ఉద్దేశ్యము లొక్కటే కావున ఏపేరనైనను ప్రతిజిల్లాయందొక సంఘ ముండినచో మనహక్కులను గాపాడుకొనుటకును మనశక్తులన్ని యేకీభవించుటకును వీలగును

హైదరాబాదునందలి సంఘము అవసరమైనప్పుడు జిల్లా సంఘముల హక్కులను గాపాడుటకు ప్రయత్నించును జిల్లా సంఘములు తమతమ జిల్లాలవారి నభివృద్ధిపరచుచు అన్ని జిల్లాలవారు హైదరాబాదు సంఘమునకు జతపడునట్లు చేయుదురు ఈరీతిగా భిన్నభిన్న ప్రాంతములందలి మన సోదరులందరకు ఐకమత్యము కలుగును

ప్రస్తుతము సర్కారువారు మాల్గుజార్లకు విరుద్ధముగా రెండు హుకుములు నిచ్చినట్లు వినుచున్నాము

౧ జాగీరులలోనున్న మాఖులను జాగీర్దార్లే దరియాప్తు చేయగలుగుట

౨ 'హాస్పహాలుబహాలు' 'బహాంబహాలు' అను శబ్దములతో బహాలు అయిన మాఖులందు ముందుముందు ప్రతివిరాసతు దర్యాప్తు సమయములో నూటికి ౧౨ వంతున తగ్గించుట

ఈ హుకుములవలన జాగిర్దార్లవద్ద మనకు న్యాయము కలుగకపోవుటయు ప్రతి విరాసతు సమయమున ౧౦౦ కి ౧౨ వంతున తగ్గుచు పోగాపోగా కొంత కాలమునకు చాల మంది మాఖుదార్లు అసలే మాయమగుటయు నిస్సందేహముగా తటస్థించును ఇంతియకాక ముందిట్టి హుకుములింకెన్నియో జారీకావచ్చును

కావున మనమందరమిట్టి యన్యాయములను గుఱించి విశ్రాంతముగా నుదార హృదయులగు శ్రీ శ్రీ నిజాం ప్రభువుగారితో మొఱపెట్టుకొనవలయును ఈ కార్యము ప్రత్యేక వ్యక్తులకన్న సంఘములద్వారా బాగుగా నెరవేరగలదు కావున పటేల్ పట్వారి సోదరులెల్లరు వెంటనే తమతమ జిల్లాల యందిట్టి సంఘములను స్థాపించుటకును హైదరాబాదు సంఘముతో నేకీభవించి పనిచేయుటకును బూనుకొందురు గాక

ఇట్లు,
యం యస్ రెడ్డి
కార్యదర్శి, పటేల్ పట్వార్ల సంఘము
నల్లగొండ

రెడ్డి విద్యాలయ వార్షికోత్సవము

గ్రంథాలయ ప్రారంభోత్సవము

౧౫౦౦ సభ్యులకు పైగా సమావేశమైయుండిరి మహారాజాబహాదుర్ అధ్యక్షత వహించిరి

ఆంధ్రదేశమున ఎన్నియో శతాబ్దములనుండి గ్రామ పరిపాలనము రెడ్ల హస్తములయందున్నది. రెడ్ల అభివృద్ధికై ఈ సంస్థ పునాదులవేయుటెంతయు సంతోషావహము.

ప్రతికుటుంబమును, ప్రతిజాతియును, విద్యాభివృద్ధికై స్వయముగ ప్రయత్నించవలయునుప్రభుత్వమువారు గ్రామములయందువృత్తి విద్య వ్యాపింపజేయుటకును ప్రాథమికవిద్యనిర్బంధపరచుటకును ఆలోచించుచున్నారు.

(మా ప్రత్యేక ప్రతినిధి)

నిన్న సాయంత్రము నాలుగు గంటలకు రెడ్డి విద్యార్థి వసతిగృహ భవనమున మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహాదురు ఎమిన్ సుల్తనతు అధ్యక్షత క్రింద రెడ్డివసతి గృహ వార్షికోత్సవము జరిగెను. హాలంతయు ప్రేక్షకులచే నిండి యుండెను. స్త్రీలకుకూడ ప్రత్యేకవసతి యుండుటచే అనేకులు వచ్చిరి. సభయందు పాల్గొనిన ప్రముఖులలో హాషీం యార్జంగు బహాదురు అస్గరుజంగు బహాదురు పండిత గిరిరావు విశ్వేశ్వరనాథ్ గార్లు మయినరు రాజా జటప్రోలు రాజా గోపాలరావు గుండేరావుగారు పూర్వపు అబ్కారి శాఖాధికారులు కోరు…లగు గులాం గౌసుఖాన్ సా॥ లక్ష్మారెడ్డి గారు … రెడ్డి వంగారెడ్డి అబ్కారి తాల్లూక్దారు … మున్సిఫ్ సా॥ జగన్మోహనలాలు నారాయణ్ రావు మోతి మద్ మాలుగార్లును సామల వేంకటరెడ్డి పింగళి వేంకట రామారెడ్డి కోదండ రామారెడ్డి శ్రీ కిషన్ రామచంద్రరావు … చేతివేలు సీతారామ చంద్రరావు మున్నగునియా కళాశాల ప్రొఫెసరులుమున్నగుఅధికారులుఅనధికారులుముఖ్యులు. హాలంతయు పూర్వపు నిజాంలు … గురువారి పటములచేతను తోరణములచేతను అలంకరింపబడి యుండెను.

కార్యక్రమము ౪-౧౦ గంటలకు ప్రారంభమయ్యెను. రావుబహాదురు బాసల వేంకటరెడ్డిగారు మహారాజా వారిని అధ్యక్షులుగ నుండుటకై ప్రతిపాదించిరి. పింగళి వేంకటరామారెడ్డి కొత్వాలు వేంకటరామారెడ్డి గార్లు బలపరచిరి. అనంతరము రెడ్డిహాస్టలు కార్యదర్శులగు వారి సింహారెడ్డిగారు నివేదికను చదివిరి.

నివేదిక సంగ్రహము

ఉపోద్ఘాతము

హైదరాబాదు రాష్ట్రములో విద్యా వ్యాసంగము చాల తక్కువ. నూటికి మగవారిలో … అక్షరజ్ఞానము కలవారు వ్యవసాయము పై విశేషముగ ఆధారపడిన రెడ్డిజాతిలో విద్యావంతులింకను దక్కువ. హైదరాబాదు రాష్ట్రము లోని మొత్తము జనసంఖ్య [illegible] అందు అంధ్రులు [illegible] అందు రెడ్లు [illegible] అవగా మొత్తము జనసంఖ్యలో నూటికి ఏడుగురు మాత్రము వెంత్తము అంధ్రులలో నూటికి [illegible] గురు.

రెడ్డి జన సంఘము

రెడ్డి విద్యార్థి వసతిగృహము నేర్పాటు చేయుటకు పూర్వము అనగా [illegible] ఫసలి పూర్వము హైదరాబాదు నగరములో రెడ్డి విద్యార్థులు [illegible] గురికన్న నెక్కుడుగా లేకుండిరి. వారును భోజనాది విషయములలో చాల యిబ్బంది పడుచుండిరి. ఇట్టి స్థితిలో రెడ్డి హాస్టలొకటి హైదరాబాదులో నుండుట యావశ్యకమని మాలో కొందఱకు స్ఫురించెను.

ఇట్లుండ వైకుంఠవాసులగు రాజా బాహేశ్వర్ రావు (వనపర్తి) గారు తమ చిన్న కూతురు వివాహమునకు వనపర్తికి రెడ్లను ఆహ్వానించి యుండిరి. అచట మేము రెడ్డివిద్యార్థుల వసతిగృహమును గూర్చి ప్రస్తావించితిమి. అసందర్భమున శ్రీకిషన్ బాహద్దర్ గారు … మహోత్సాహముతో బలపరచిరి. అదివారము సందర్భమున రెడ్డిసంఘ మొకటి హైదరాబాదులో స్థాపించి దానియాధిపత్యమందొక హాస్టలు నడుపుట నిర్ణయింపబడెను.

ఈ సంఘమునకు శ్రీ శ్రీ మహారాజా సీతారామ భూపాలు బహద్దరు గద్వాల సంస్థానాధీశ్వరులు అధ్యక్షులుగను శ్రీ శ్రీ మహారాజా రామేశ్వరరావు బహదుర బహాదురు వనపర్తి … ఉపాధ్యక్షులుగారు … [illegible] … శ్రీ రాజా వేంకటరామారెడ్డి … [illegible] …

యుండెను నొక సంయుక్త కార్యదర్శిగాను … నేర్పాటైరి. ఒకకార్యనిర్వాహక సంఘముకూడ ఎన్నుకొనబడెను.

ఇక రెడ్డి జన సంఘపు ప్రథమ సమావేశము గురించి పై వివాహ సమయముననే శ్రీయుత పింగళి వేంకట రామారెడ్డిగారు ౧౦౦౦౦ రూపాయల చందావేసి వెంటనే చెల్లించిరి. శ్రీ శ్రీ రామేశ్వర్ రావు వనపర్తి మహారాజాగారు ౫౦౦౦ వేసి యా మొత్తము త్వరలో చెల్లించిరి. గద్వాల మహారాజాగారగు శ్రీ శ్రీ సీతారామభూపాలు గారు ౩౦౦౦౦ వేసిరి అందు ౧౦౦౦౧ జీవితము యిచ్చిరి. ఇంతలో వారి యకాల మృత్యువువలన మిగత రక్కము నిలిచిపోయెను. కాని శ్రీమంతు మహారాణి గారు మిగత మొత్తము నిచ్చుట కంగీకరించి యున్నారు. అక్కడకు వచ్చిన యితర రెడ్లనేకులు తమకు దోచినంత చందావేసిరి.

రెడ్డి హాస్టలు

శ్రీ కాళయుక్తినామ సం॥ జ్యేష్ఠ శు॥ ౫ గురువారమునకు సరియైన తారీఖు … అమర్దాదు సన్ [illegible] ఫసలి నాడు హైదరాబాదునందు జాంబాగులో రెడ్డి విద్యార్థుల కొరకై యొక బంగ్లా నెలకు ౫౦ రూపాయల బాడుగకు తీసికొని ప్రారంభించబడెను. దీనికి రాజా వేంకటరామారెడ్డి బహాదురు కొత్వాలుగారు జనరలు సెక్రటరీగను శ్రీకిషన్ బహద్దరుగారు కార్యదర్శిగా నేర్పాటయిరి.

ఇంతవరకు రెడ్డి హాస్టలు బాడుగ బంగ్లాయందే నడుపబడుచుండెను. కాని యిటీవలికాలమున మాకప్పుడప్పుడు చిక్కులు కలుగుచుండునని స్వంత యొక బంగ్లాను కొనవలయునని సంకల్పించితిమి. అంత రసిడెన్సీయిలాకాలో ౫౦౦౦ చదరపు గజముల వైశాల్యమును నొక పెద్దబంగ్లాయును నొక చిన్నదియు రెండు బంగాలు కొంటిమి. ఇందు మేము ౧౩౩౩ ఫ అజూరు ౧౫ న తేది ప్రవేశించితిమి. ఈ నూతన స్థలములో మరలనొక గొప్ప భోజనశాలను దానిపై యొక హాలును ౧౦ స్నానపు గదులను కట్టించితిమి. మరియు విడివడియుండిన చిన్నబంగ్లాను పడగొట్టి క్రొత్తగా కట్టించితిమి. ఈ రెంటికిని [illegible] రూపాయలు వ్యయము మయ్యెను.

మా హాస్టలులో విద్యార్థులసంఖ్య ప్రతి సంవత్సరము హెచ్చుచుండుటచేత మా హాస్టలునకు ప్రక్కనున్న యొక బంగ్లాను [illegible] రూపాయలకు [illegible] సం॥లో గొంటిమి. ఇది ౩౬౦౦ చదరపు గజముల వైశాల్యము కలది.

విద్యార్థులు హాస్టలులో ప్రారంభమున పదకొండు మంది యున్నను నిప్పుడు [illegible] గురు ఉన్నారు. హాస్టలులోని విద్యార్థుల సంఖ్య యానాటికి హెచ్చుచున్నది. ఈ పదమూడు సంవత్సరముల కాలములోపలనే మా హాస్టలు విద్యార్థులలో అనేకులు సర్కారీ యుద్యోగముల నందు ఇతరస్థలములందున్నను విద్యాభ్యాసమందును జేయుచున్నారు.

హాస్టలు స్థాపించినను కొంతకాలమునకు బాలురకు తమ మాతృభాష మూలమున విద్యాభివృద్ధి గావించుటకై యొక స్కూలును రెడ్డివిద్యాలయము పేరుతో స్థాపించవలెనని మాకభిప్రాయము కలిగెను.

రెడ్డివిద్యార్థులు గ్రామములనుండి వచ్చినవారు విశేషముగా తమ మాతృభాషయగు తెలుగులో విద్య నభ్యసించి యుండిరి. కావున వారికి ఉర్దు ఇంగ్లీషు భాషలందే విద్య నేర్పవలసి వచ్చియుండెను. మరికొందరు విద్యార్థులు జిల్లాలలో హైస్కూలు వరకు చదివి యిచ్చట మెట్రిక్ … [illegible] …

మా విద్యాలయము ఎంత నంతగా బాధపడకుండెను. ఈ పరిస్థితులలో మాకు విద్యాలయమువలన నష్టము కలుగుటకే … లాభము లేకపోయెను. ఇందుచేత ౧౩౩… ఫసలీలో రెడ్డివిద్యాలయమును మూసివైచి మాదృష్టినంతయు హాస్టలు పైనుంచి మరల్చితిమి.

మా హాస్టలులో ప్రతిబాలునిదగ్గర భోజనమునకుగాను [illegible] తీసికొనుచున్నాము. రెడ్డిజాతి సాధారణముగా బీదజాతి అనేక బీదబాలురు హాస్టలు సహాయము కోరుచున్నారు. కాని మా ప్రకృత పరిస్థితులను బట్టి మేమిప్పుడు [illegible] గురు విద్యార్థులకు మాత్రమే సహాయము చేయుచున్నాము.

రెడ్ల గ్రంథాలయము

ఈ గ్రంథాలయము చరిత్ర చాల విచిత్రమయినది. … ము గ్రహింప దగినట్టిది. ఇతర స్థలములందు మాకు గ్రంథములు చూడ కూడకముందే యొక గ్రంథాలయమును స్థాపించుటయు దానికి వార్షికోత్సవములు చేయుటయు సంభవించుచుండును. కాని మా గ్రంథాలయము చిన్నమొక్కటివలె కేవలము లేక తిన్నగా వృద్ధియగుచు వచ్చెను? ఈ గ్రంథాలయము మా విద్యార్థుల కృషియొక్క ఫలితము. ప్రారంభమున ౧౩… ఫసలీలో మా హాస్టలులోని కొందరుత్సాహవంతులు విద్యార్థులలో … చేసికొని సుమారు ౩౦౦ రూపాయలు ప్రోగుచేసి కొన్ని తెలుగు గ్రంథములు తెప్పించిరి. పిమ్మట ఈ విద్యార్థులు శ్రీ శ్రీ వనపర్తి సంస్థానాధీశ్వరులు మహారాజా రామేశ్వరరావు బహాదురుగారిని సమీపింపగా వారు తమ అల్మారీలను వనపర్తిలో ప్రచురింపబడిన కొన్ని పుస్తకములను దయచేసిరి. పిమ్మట ఇతర రెడ్డి మహాశయులు సహాయముజేసిరి. అందు ముఖ్యముగా చెప్పదగిన వారు ఎంగిలి జనార్దన రెడ్డి గారును రాజా రామేశ్వరరావు బహాదురు దోమకొండ గారును నైయున్నారు. కీ॥ శే॥ పింగిలి జనార్దన రెడ్డిగారు జర్మనీలో విద్యాభ్యాసము చేయునప్పుడు తమదగ్గరనున్న ఎన్సైక్లోపీడియా బ్రిటానికా గ్రంథములను బుక్కుకేసులతోగూడను మరియు నెల్సన్సు ఎన్సైక్లోపీడియా గ్రంథములను మాకిచ్చిరి. శ్రీమంత దోమకొండ రాజాగారు ఒక అల్మారీని దాని నిండుగా ఉర్దు గ్రంథములను దానముచేసిరి. శ్రీయుత గడ్డంపల్లి రామకృష్ణారెడ్డిగారును జస్టిసు గిరిరావుగారును కృష్ణాజీ నాయక రింట్రూ … గారును వీరికి నానేకులు మా గ్రంథాలయమునకు సహాయము చేసినారు. వీరినామములను వీరి సహాయమును వేరుగా ప్రకటించుచున్నాము.

ఇట్లు దినదినము గ్రంథములభివృద్ధియగుచుండ నవాబు లతీఫుయార్ జంగు బహాదుర గ్రంథాలయమునకొరకై యొక బంగ్లా యుండుట మంచిదని సలహా యిచ్చి తమ మిత్రులకనేకులకు జెప్పి మాకు సహాయము చేయించిరి. అంతట ౧౩౩౫ ఫసలీకి సరియగు ౧౯౨౫ సంవత్సరము నవంబరు ౩౦ తేది సోమవారము నాడు రాజా ధనరాజ గిరీగారు [illegible] రూపాయలు గ్రంథాలయమునకు దానముచేసిరి. ఈ బంగ్లా కట్టుటకు [illegible] రూపాయలు ఖర్చయ్యెను. ఇదియు భోజనశాలయు ఆవరణలో కట్టింపబడెను. గుత్తాలకిచ్చియుండిన చాల విశేషమయి యుండును.

ప్రస్తుతము రెడ్డి గ్రంథాలయములో ఉర్దు, ఫార్సీ, ఇంగ్లీషు తెలుగు సంస్కృత గ్రంథములు గలవు. అందు అరవై వేలకు మొత్తము … [illegible] … నెక్కువ సమకూర్చబడియున్నవి.

లిఖిత పుస్తకములు

లిఖిత పుస్తకముల గొన్నింటిని చేర్చియున్నాము. ఇందు తెలుగు ఫార్సీ గ్రంథములున్నవి. ఫార్సీ గ్రంథములు ఖల్మీగ్రంథములు ఇందు కొన్ని చాలవిలువగలవి. … మయిన భన్య వి తెలుగు పుస్తకములు విశేషముగా తాళపత్ర గ్రంథములు …

కృతజ్ఞత

మొట్టమొదట నీబంగ్లా యుపయోగమును మాకుజూపించి సాయపడిన మా మిత్రులగు నవాబు లతీఫుయార్జంగు బహాదురుకు మా హృదయ పూర్వక కృతజ్ఞతా వందనములు అర్పించుచున్నాము. మరియు నీబంగ్లాయొక్క శిల్పమును హైందవ శిల్పముగా మారుచేసి యుపయోగపడునట్లు ప్రణాళిక నిచ్చి మాకు సలహా యిచ్చుచు సాయపడిన మెహరలీ ఫాజిల్ సా॥ కును జయినొద్దీన్ సాహెబుకును చందూలాలు గారికిని మా కృతజ్ఞతా వందనములు.

ముగింపు

ఈ విద్యార్థి వసతి గృహమునకిదివరకు నేటివరకును ప్రత్యేకముగాని సొంతం యావత్తుగాని కింత లేదని యెందరకును విదితము. నేటికిని మా హాస్టలులో నిప్పుడు … [illegible] … విద్యార్థులకు …

ప్రాచీన భారత ఆరోగ్యపద్ధతులు

పూర్వముగూడ గ్రామాధికారులు ప్రజాస్వామిక ప్రభుత్వమున ప్రతినిధులుగ నెన్నుకొన బడుచుండెడివారు.

సుఖాధార నియమములు మతసంబంధ ప్రబోధములుగ పరిగణింపబడుచుండుటచే ప్రజలు మనస్ఫూర్తిగ నాచరించుచుండిరి.

క్రీస్తు శకమునకు ౨౫౦౦ ఏండ్లకు ముందు భారతకాలమయి యుండునని కొందరు చరిత్రకారులు నిర్ణయించుచున్న యతి ప్రాచీనకాల మగుటవలన అప్పటి ప్రజల జీవిత విశేషములు గమనార్హములు.

ఆరోజులలో ప్రజలు సుఖాధార నియమముల నేమాత్రము పాటించిరో వారి నాగరికత యెంతవరకభివృద్ధిచెందెనో తెలిసికొనవచ్చును.

ఆరోజులలో రాజ్యములు యెంచుమించు మన ప్రస్తుత జిల్లాలవలెను గ్రామసమూహములుగను పాటింపబడుచుండెను ప్రతిగ్రామమునందు పటేలు మణియకారుడు పన్నులు వసూలు చేయువారేకాక రాజులు ఇప్పటి ప్రజాస్వామిక దేశములయందు సభాపతులవలె యెన్నుకొనబడుచుండిరని గ్రీసు చరిత్రకారులు వ్రాయుచున్నారు ప్రజారోగ్యమును రాజు నిరంతరము గమనించి సురక్షితార్థమై పలుయు చర్యలు పుచ్చుకొనుచుండెను.

భారతమునందు సూచింపబడిన వేదమునందు తెలుపబడిన పరిశుభ్రతను గురుపుట వ్యభిచారవిముక్తులై యుండుట మున్నగు సూత్రములు ఇప్పటికన్నప్పుడే అనుసరణశుద్ధిగ పాలింపగలిగి రనదగును. ఒకరి యుపయోగపు వస్తువుల నితరులు ధరించరాదని భారతమున సూచింపబడియున్నది ఇంతకన్న ప్రశంసనీయమగు సుఖాధార నియమమింకేముండును ఆరోజులలో నిట్టి నియమములు మత సంబంధ ప్రబోధములుగ పరిగణింపబడినందున ప్రజలు మనస్ఫూర్తిగ పాటించుచుండిరి.

ఆరోజులలో ప్రతిగ్రామమునందు ౫ గురు అధికారులుండిరి చంద్రగుప్త మౌర్యరాజేంద్రుని కాలమునందు కౌటిల్యుని అర్థశాస్త్రము విరచింపబడెను గ్రామపాలన నియమములును పంచాయితుల కర్తవ్యములు నందుసూచింపబడినవి పంచాయితులు గ్రామ దేవాలయముల పాలనము ఇతరము లగు ఆస్తిని రక్షించుట మున్నగు నధికారము లొసంగబడెను గ్రామ పాలనకు సంబంధించిన వ్యవహారములన్నియు పంచాయితీసభ్యులే గమనించుచుండుట అందువలనే యిట్టి విధానము దేశమునందవలంబింపబడుచుండెనని పూర్వాలంకరించిన గ్రంథ విస్తారములను ప్రమాణములుగ సూచించుట యే నిదర్శనము.

స్మృతులకాలమునందు గృహనిర్మాణము లెట్లుండెనో తెలియుచున్నది.

నగరు

అయిదుగురు లేక పదుగురున్నచో నొక కుటుంబమగును అట్టి కుటుంబములు ౫ లేక ౧౦ చేరి యొక సంఘమగును అట్టిసంఘములు ౫ లేక ౧౦ యున్నచో నొక గ్రామమగును అట్టి గ్రామములు ౫ లేక ౧౦ యున్నచో నొక పట్టణమగును అట్టినగరములయందు నిర్మింపబడు పన్నులు వసూలుచేయుటవలన వ్యాపారదారులును కర్మాగారాధికారులును సర్వసమ్మతముగ వసువన్నలను తామే విక్రయించుకొని దానిని వెచ్చించుట ఇతర ప్రాంతములయందు భూములు ... గాకే పన్ను విధించుట ఇదియే పట్టణమునకును గ్రామమునకును ఆరోజులలో నుండిన తారతమ్యము.

ప్రతిగ్రామమునందును బహిరంగశాలలు ప్రజలు తమ యుత్సవోత్సవ సమ్మేళనము కొరకు వానికని బలవంతము కొరకు గహాలాకీలకు పబ్లికు బిల్డింగులను పరిశీలించుచుండుటకు ప్రత్యేకముగ నొకశాఖ యుండెను.

బజారు

... వస్తువులు ... చేయబడి యుండును ... వస్తువులు విక్రయించుటకు స్థలము ప్రత్యేకించ

బడియుండును బట్టలు ఇతరములగు సామాగ్రియు వేరువేరు స్థలములయందు విక్రయించబడుచుండెను.

సుఖాధార విషయములయందు ప్రజలకు కొలది నియమములు కలవు రోడ్డుమీద చెత్త పారవేయువారికి అణాలు జరిమానాలుండు నీరుల విడిచియున్నట్లు నాటికొను వారికి ౮ అణాలు దేవాలయముల వద్దను రాజగృహముల వద్దను అశుద్ధమొనరించువారికి ఒకరూపాయియు జరిమానా విధించబడుచుండెను ఆరోజులలో వీజాతివారిని వేవృత్తివారిని అజాతివారి పంచాయితులె విచారణగావించి శిక్షించుచుండెను ఒకేమతమువారు వృత్తివారు ఒకప్రాంతమునందే వసించుచుండిరి ప్రతిజాతికొక దేవాలయముండెను పంచాయితి వర్గములయందు సకలవర్గముల ప్రతినిధులుండిరి.

నగరమునందే యుండు పనిశాలల విద్యాభ్యాసము నిమిత్తము దేవాలయములు దోహద మొనరించుచుండెను ప్రతివారును దేవాలయమునకు ప్రతిదిన ముఖ్యమార్గన బోవుదురు కావున పౌరసంబంధములకు రాజకీయ వ్యవహారము లనేకములు దేవాలయములయందే జరుపబడుచుండెను.

(సశేషము)

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

హెడ్ ఆఫీసు.—బొంబాయి ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు.— హైదరాబాదు, సికింద్రాబాదు

కరెంటు డిపాజిట్స్.—లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీసిక్కాముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు నిత్తయి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచుకొనవచ్చును. సేవింగు బ్యాంకు డిపాజిట్స్ —

లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలిసిక్కాముల యందును ఉండును వడ్డీ నూటికి సంవత్సరమునకు 1½ రూప్యములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సం వకు నూటికి 4 రూ. వడ్డీ ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును

ఫిక్సుడు డిపాజిట్స్ —

నిలువ బెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలమునకైనను నుండునట్లైనను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాపతులు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును

లోకల్ చెక్ డ్రాఫ్ట్, ...

తగిన జమానతు మీద అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును

... డ్రాఫ్ట్ టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్స్ సేఫ్ హైదరాబాదు నుండి యిచ్చుట చేయబడును ... 10 ... లేక ... బరువు కలవియు ... అమ్మబడును

... ముద్రవేసిన పంపిన పైకమును జమానతులును జాగ్రత్తగానుంచుట కొరకు ... బడును. ... మీద వడ్డీ ... ప్రతి ...

ఆయుర్వేద ఔషధములు ఖద్దరు వస్త్రములు

మావద్ద హిందూ దేశమునందును, విదేశములందు సుప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద పార్మసీల శాస్త్రీయ ఔషధములు, శుద్ధ ఖద్దరును సరసమైన ధరలకు విక్రయింప బడును

రోగ వివరములు వ్రాసి పంపినచో అనుభవజ్ఞులగు ఆయుర్వేదరత్న డాక్టరు ... ఎం. డి. ఎం. గారి సలహా ప్రకారము మందులు పంపుదుము.

వివరములకై జవాబు కార్డు వ్రాయవలయును, ఔషధములకై ఆర్డరిచ్చువారు కొంత సొమ్ము అడ్వాన్సుగా పంపవలయును.

బి. ఎస్. శెట్టి అండుకో

... మార్కెటు రోడు హైదరాబాదు (దక్కన్)

దక్కన్ హేర్ ఆయిల్ కంపెని హైదరాబాదు

దేశమునందు ... చేయ ప్రారంభించిన పరిశ్రమాలయ మిదియే మొట్ట మొదటిది

ఈ పరిశ్రమాలయము నుండి వస్తువులు తయారు చేయబడినవి

దక్కన్ హేరాయిల్ రు ౧ నూరి దక్కన్ హేరాయిల్ ... కాంతి హేరాయిల్ ... దక్కన్ బ్రిల్లియంటైన్ ... ఓటో దక్కన్ బౌన్సు ...

కస్తూరి దేశీయ అత్తరు ౧ ఔన్సు ... దేశీయ అత్తరు ... ఔన్సు ... ఇంగ్లీషు ౧ ఔన్సు ... ఇంగ్లీషు ...

మా కంపెని వస్తువులు కొనవలసినచో ... మా కంపెనికైన లేక ... వ్రాయబడును

DECCAN HAIR OIL

మా వద్ద హార్మోనియములు క్యామరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, ... వస్తువులు, ఫోటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

బి. జి. చిమల్గీకర్ గౌలిగు డెం పుత్లిబావి హైదరాబాదు

అద్భుతమైన కనిపెట్టడము

హిందూ దేశమందంతటను ప్రఖ్యాతిగాంచిన

పుంసత్వ ఖర్జూరపు కాయలు

... యీ కాయలవలన పునర్జన్మను పొంది లోకము ... రెండు మూడు స్త్రీలతో సుఖము అనుభవించుచున్నారు ... వీర్యము ... కలిగించి ధాతుపుష్టి వీర్యపుష్టి కలిగించు బలవర్ధక ఔషధము యీ కాయలను ... 11 దినములలో కలిగించుకొనుచున్నారు

11 దినములకు సరిపోవు 22 కాయలు రు 5—0—0

వలయువారు:—... యునానీ మెడికల్ ఫార్మసీ

... (చిత్తూరు జిల్లా) అని వ్రాయవలెను.

మీకు సౌఖ్యము కావలెనా?

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషముగ నుండవలెనని కోరుకొను చుండును నిజముగా సౌఖ్యమును పొందవలెనంటే మనము ఆరోగ్యముగా నుండవలెను అట్టి ఆరోగ్యమునకై

ఆతంకనిగ్రహ పత్రలు

వాడుడు వేనవేలు ప్రజలు ... సౌఖ్యము ననుభవించుచున్నారు. ఒకసారి వాడిచూచినగాని మీకు బోధపడదు. ... మాత్రలుగల డబ్బీ ౧ కి ౧—౦—౦ వివరములకు ఉచితముగా పంప బడు మా పుస్తకమును చూడుడు

వలయువారు —

ఆతంక నిగ్రహ పార్మసీ

... మద్రాసు.

ఏజంటు —N వద్ద ...

ఆంధ్ర బుక్ డిపో

ఆంధ్రదినపత్రిక సంవత్సరము చందా రూ ... ౦

అర్థ సం॥ చందా ... నెలచందా రూ ... ౦

ఆంధ్రవారపత్రిక సంవత్సరము చందా రూ ... ౦

భారత సచిత్రమాస పత్రిక సం॥ చందా ... ౦

హిందూలా—(...) రూ ... ౦

... పెండ్లి నవల రూ ... ౦

ఆత్మకథ మహాత్మాగాంధి గారి జీవితము ... ౦

ఆంధ్ర ... సోమ ... గారి కృతము ... ౦

మావద్ద సమస్త గ్రంథములు దొరుకును పుస్తకములను వి. పి. గా తెప్పించుకొనువారు సగము పైకము ముందు గ మనియార్డరు ద్వార పంపించవలయును పుస్తకముల కొరకు ... జవాబు కార్డు వ్రాయవలెను ... జవాబు వ్రాయబడదు

నా గౌరీశంకరవర్మ అండుకో

... రెసిడెన్సి పెద్దగడియారం ... దగ్గర హైదరాబాదు (దక్కన్)

క్రొత్త విత్తనములు

పలు విధములైన కూరగాయల పుష్ప విత్తనము అమ్మబడును మరియు తోటల గురించి సలహా ... ధరల పట్టిక ఉచితముగా పంపబడును

ఎం ఆర్ సిద్దగాదుర్యా ఎల్ ఎస్ ఎస్ (...) తోట వ్యవసాయ నిపుణుడు ... హార్టికల్చరల్ ... రెసిడెన్సి పెద్దపోలీసు స్టేషన్ ...

హైదరాబాదు దక్కన్

నూరెదక్కన్ సుహారాయిలు

మిక్కిలి శ్రేష్టమయిన మనోహరమయిన సువాసనచే మెదడునకు చల్లదనమును కలిగించును మరియు వెంట్రుకలకు నలుపును మృదుత్వమును కాంతిని కలిగించును సీసా ౧ కి ...

ఓటో నూరెదక్కన్

దేశీయ విదేశీయ అత్తరు లన్నిటికి చక్రవర్తి వివిధములయిన ... రకముల సువాసనల సమ్మేళనము ప్రతిష్ఠను పొందిన సువాసనయందు మనస్సు నోలలాడించును మరియు నాలుగు దినములవరకు సువాసననుండును.

వెల ... ఔన్సు ... ఔన్సు రు ...

BHAGW AN & Co
Perfumers Guljar House
HyderabadDn

గోలకొండ ముద్రాక్షరశాల

పలురకముల అచ్చుపనులు బ్లాకు ప్రింటింగు

రూలింగు బైండింగు

గ్రంథములు	ఫారములు
రసీదుబుక్కులు	నోటీసులు శుభపత్రికలు
మోటారు టికెట్లు	లెటర్ హెడ్సు
సినిమా టికెట్లు	విజిటింగ్ కార్డులు
నమూనా ఫారములు	ప్రామిసరీనోట్లు

తెలుగు ఇంగ్లీషులో

అందమగు క్రొత్త టైపుతో సిద్ధము చేయబడును. అచ్చుతప్పులు లేకుండా సరిచూచి నియమిత కాలమునకు తయారుచేసి యిచ్చెదము. ముఖ్యముగా జిల్లాల ఆర్డరులు శ్రద్ధతో చేయబడును. సరసమైనధరలు.

మేనేజరు
గోలకొండ పవర్ ప్రెస్
తూపుబజారు హైదరాబాదు

గోలకొండ బుక్ డిపో

౧ రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౮-౦
౨ సంఘోద్ధరణము	౦-౬-౦
౩ పంచముల చరిత్ర	౦-౮-౦
౪ భారతీయ స్త్రీ ధర్మములు	౦-౮-౦

ఈ నాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జేడికంటి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములు ఉచితముగ నివ్వబడును. తపాలు ఖర్చులు వేరు.

క్రొత్త కమీషను ఏజంట్లు కావలెను. కమీషను నూటికి రు ౩ ల్లు

గోలకొండ బుక్ డిపో
౧౫ ౧౫, తూపుబజారు హైద్రాబాదు (దక్కన్)

శ్రీ ప్రహ్లాద సుదర్శన హోటలు
(Sudershan Hotel)
అఫ్జల్ గంజు హైద్రాబాదు

విశాలమైనగదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము నగరమునకు మధ్యన ఆఫీసులు. కార్యాలయములు, పాఠశాలలు, మార్కెటులు బజారు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్నియు విశదము కాగలదు. ధరలు అతిచౌక. వెంటనే వివరములు కనుగొనుడు.

మేనేజరు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1	జి. ఆర్. మూర్తి	గౌలిగూడ
2	నా. గౌరీశంకరవర్మ	రెసిడెన్సీబజారు
౩	కాశీదాసు బి పురోహిత్	,,
4	సి. యల్. మొహతా	గౌలిగూడ
	షబ్బరు మసీదు ఎదుట	
5	భవానీ అండుకో సుల్తాన్‌బజారు	

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము కలిగించును

ఒక బుడ్డి వెల ౧ రూపాయి

పోస్టు ఖర్చులు ౫ అణాలు

ఎల్లచోటులందును దొరకును

K. T. DONGRE & Co,
GIRIGAUM, BOMBAY

గోలకొండ పత్రిక
తూపు బజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా

	రు.	౭-౦-౦
అర్ధ	,,	౩-౧౨-౦
విడి పత్రిక		౦-౧-౪

అమృతాంజనము



తలనొప్పులు, వాతపు నొప్పులు, పక్షవాతము, బెణుకులు, తీపులు, వాపులును గోలకొండకు వజ్రాయుధము.

అమృతాంజనము డిపో
మద్రాసు బొంబాయి

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy.